కర్నూలు । నంద్యాల
వార్త
3 జనవరి 2026 శనివారం పేజీలు 4

# శ్రీశైలం పాతాళగంగ మెట్ల మార్గంలో.. చిరుతపులి హల్..చల్..!



: సీసీ కెమెరాల్లో రికార్డయిన చిరుత పులి దృశ్యాలు.

**శ్రీశైలం ప్రాజెక్ట్ జనవరి 2, ప్రభాతవార్త :** శ్రీశైలం పాతాళగంగ మెట్ల మార్గంలో గురువారం అర్ధరాత్రి చిరుతపులి హల్చల్ చేసింది. సమీపంలో నివాసముంటున్న పూజారి సత్యనారాయణ ఇంటి ఆవరణములో చిరుత సంచారం సిసి కెమెరాల్లో రికార్డు అయింది. చిరుత సంచారమును ఉదయమున పూజారి ఇంట్లో సిసి కెమెరాలు దృశ్యాలను చూసి కుటుంబ సభ్యులు షాక్ గురయ్యారు. గత ఏడాది కూడా ఈ పూజారి ఇంట్లోకి ప్రవేశించిన సంఘటన కూడా ఉంది. తిరిగి మరల ఈ ఏడాది అదే పూజారి ఇంట్లోకి ప్రవేశించిన దృశ్యాలు క్షేత్రంలో వైరల్ గా మారాయి. తాము వరండా ఆవరణములో రాత్రిపూట పడుకొని ఉంటే చిరుత పులి దాడి చేసి ఉండేదేమోనని కుటుంబ సభ్యులు భయాందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం అటవీ ప్రాంతం అంతా దట్టమైన నల్లమల అడవికి కావడంతో చిరుత పులుల సంచారం పరిపాటిగా మారింది. చిరుత పులి పూజారి వరండా ఆవరణంలో సంచారం చేసిన విషయం అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అదేవిధంగా దేవస్థానం అధికారులు కూడా భక్తులను అప్రమత్తం చేస్తూ శబ్ద యంత్రాల ద్వారా సూచనలు చేస్తున్నారు.



# కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల.. పంపిణీ

## పాత భూ హక్కు పత్రాల స్థానంలో కొత్త పాస్ పుస్తకాల పంపిణీ

**కర్నూలు, జనవరి 02, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల ద్వారా రైతులకు రాజముద్రతో కూడిన 94,090 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. పాత భూ హక్కు పత్రాల స్థానంలో నూతన పాస్ పుస్తకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాత భూ హక్కు పత్రాలను తిరిగి ఇచ్చి కొత్త పాస్ పుస్తకాలు తీసుకోవాలని సూచించారు. నూతన పాస్ పుస్తకాల్లో యజమాని పేరు, మొబైల్ నంబర్, ఆధార్ నంబర్, సామాజిక హోదా, ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని తెలిపారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు లభిస్తాయన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు భూ హక్కులపై పూర్తి భరోసా లభిస్తుందన్నారు. ఎలాంటి నాయకుల ఫోటోలు లేకుండా కేవలం రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. రీ సర్వే సమస్యలు ఉన్న ప్రాంతాల్లో



పునఃసర్వే చేపట్టి పరిష్కారం అందించామని చెప్పారు. కల్లూరు మండలంలోని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యి నూతన పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 3,216 పాస్ పుస్తకాలు, తడకనపల్లె గ్రామంలో 1,138 పాస్ పుస్తకాలు జనవరి 2 నుంచి 9 వరకు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం అలాగే పొదుపు సంఘాలకు స్త్రీ నిధి పథకం కింద మంజూరైన రుణ పత్రాలను పంపిణీ చేశారు. సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్స హించడంలో బయో రిసోర్స్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో సహజ వ్యవసాయం జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సహజ వ్యవసాయం జాతీయ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో సహజ వ్యవసాయ విస్తరణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా జీవామృతం, ఘనజీవామృతం, దశపర్ణి కషాయం వంటి సహజ ఎరువులను స్థానికంగా తయారు చేసి రైతులకు అందించనున్నట్లు చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూర్చేలా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ బయో రిసోర్స్ సెంటర్ ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందడుగు పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, తడకనపల్లె సర్పంచ్ సహేరాబి, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అభయ రక్షం...
# శ్రీ అంబా భవాని.. కటాక్షం..!

- నాటి అళ్లేబండే... నేటి అర్లబండ..
- నేడు వెండికొండపై అంబా భవాని రథోత్సవం



**కోసిగి, జనవరి 2, ప్రభాతవార్త :** శరణం వేడిన భక్తులకు అభయం నొసిగి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అమ్మగా పేరొందిన శ్రీ అంబా భవాని రథోత్సవం 2వ తేది సోమవారం కోసిగి మండలం అర్లబండలోని రజిత కొండలో ఘనంగా జరుగనుంది. భక్తులకు ఇలవేల్పుగా, నమ్మిన వారికి ఆరాధ్యదైవంగా వెలుగొందుతూ వెండి కొండపై కొలువైన అంబా భవాని ఉత్సవాలు గ్రామస్తులే కాక, నదీతీర ప్రాంతవాసులు, కర్నాటక, మహరాష్ట్ర రాష్ట్రాల ప్రజలు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో వేడుకలు జరుపుకొంటూ తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. అమ్మవారికి అత్యంత ప్రియ భక్తుడైన మర్రిస్వామి తాత నేతృత్వంలో ఈ ఉత్సవాలను ప్రజలు జరుపుకుంటారు. అంబా భవాని ఉత్సవాలు గురించి గ్రామ పెద్దలు తెలుపుతున్న వివరాల మేరకు..

పూర్వం కోసిగి మండల పరిదిలోని వందగల్లు గ్రామ కొండల్లో తపస్సు చేసుకుంటున్న కృష్ణావదూత అనే భక్తుడికి అంబా భవాని కలలో కనిపించి అల్లంత దూరంలో కనిపించే వెండికొండపై తనను ప్రతిష్టించి పూజలు



చేయాలని చెప్పింది. దీంతో కృష్ణావదూత దేవి సూచించిన కొండకు చేరుకొని అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించాడు. ఆనాటి నుండి దానిని అల్లాబండ, అరళేబండ, అళ్లేబండ అని పిలుస్తూ కాలక్రమేణ అర్లబండగా మారినట్లు పెద్దలు తెలుపుతున్నారు. కొండపై అమ్మవారి కోసం దిగువ ప్రాంతంలో భక్తులు నివాసాలు ఏర్పరచుకోవడంతో అక్కడ గ్రామం ఏర్పడిందని, ఇదే అర్లబండ గ్రామం..ఈ గ్రామాన్ని అంబా భవాని నిత్యం కాపాడుతూ భక్తులను రక్షిస్తుందని అక్కడి వారి ప్రగాడ విశ్వాసం. ప్రతి సంవత్సరం పుష్యమాసం పౌర్ణమి పునర్వాస రోజున ఈ అమ్మవారికి రథోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. గ్రామం దిగువ భాగం నుండి కొండపైకి ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో పిల్లలు, వృద్దులు వాహనాల్లో అమ్మవారి సన్నిదానంలోకి వెళ్లే అవకాశం కలిగింది. గతంలో ఈ గుడి చేరుకోవాలంటే దాదాపు 500 మెట్లు ఎక్కి ఆయాస పడేవారు. అయితే ప్రస్తుతం రెండు వైపుల కొండపైకి రోడ్డు వేయడంతో భక్తులు సునాయసంగా కొండపైకి వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే...

• వివరాలు 2లో

## తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి..ఎమ్మెల్యే

- రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



**నందికొట్కూరు, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని 2029 గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి హాజరయా ్యరు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 2014..2019లో పుష్కారాల సంధర్భంగా కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులు చేశామని, వైసిపి హాయాంలో సి.ఎం.గా జగన్ బటన్లు నొక్కడానికే పరిమితమై రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలి వేశారన్నారు. రైతులకు సాగునీరు పుష్కలంగా ఉన్నాయని, మిడుతూరు మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్ని అనుమతులతో త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. స్తానిక ఎమ్మెల్యే కావడంతో అన్ని సమస్యలు తెలుసు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, సామాన్య కార్యకర్తలకు నాయకులు చంద్రబాబు ఎంత ప్రాధాన్యత ఇస్తాడో గిత్తా జయసూర్య నే ఉధాహరణ అని హైదరాబాదు నుండి వచ్చే నాయకులకు సమస్యలు తెలియవని వారు తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి మద్దతుదారులు సర్పంచులు, ఎంపిటిసి. జడ్పీటీసులు గెలుపొందేలా ప్రణాళికలు తయారు చేసుకొని స్థానిక సంస్థలతో 2029 తిరిగి కూటమి ప్రభుత్వం విజయం సాధించేల అంత ఐకమత్యంగా కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొణిదేల గ్రామ ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు.

**పట్టాదారు పాసు పుస్తకాలు:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమంలో రీ సర్వే అనంతరం రాజముద్రతో మంజూరు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవీన్, ఆత్మకూరు ఆర్డీవో జ్యోతి, తహసిల్దార్ బి.శ్రీనువాసులు, ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు,.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై.. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచండి

: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

నంద్యాల, జనవరి ప్రభాతవార్త ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్ పబ్లిక్ పర్సెప్షన్) ఈ నెలలో 80 శాతానికి పైగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రైల్వే లెవల్ క్రాసింగ్స్ సమస్యలు, ఏజెంట్ స్పేస్‌కు సంబంధించిన డాక్యుమెంట్ అప్లోడ్స్ తదితర అంశాలపై విస్తృతంగా



చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చేసి, ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నెలలో ప్రజల సంతృప్తి 80 శాతానికి పైగా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపడతామని తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్ మెరుగుపర్చే చర్యల్లో భాగంగా, బేతంచర్ల మండలంలోని మద్దిలేటి స్వామి దేవస్థానాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, సౌకర్యవంతమైన దైవ దర్శనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు కట్టుబడి అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు

## రాజముద్రతో పాస్‌బుక్కులు అందించిన ఘనత.. చంద్రబాబుదే

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, జనవరి 2, ప్రభాతవార్తః** గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పబ్లిసిటి కోసం పట్టాదారు పాసుబుక్కులపై తమ ఫోటోలు వేసుకొని ప్రజాధనాన్ని వృధాచేశారని మన ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఉపయోగపడేవిధంగా రాజముద్రతో పట్టాదారు పాసుబుక్కులు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబింలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ రీ సర్వే ప్రాజెక్టులో




నూతన పటా ్టదారు పాసుబుక్కులు పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్య క్రమానికి ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుబుక్కులు పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాధనాన్ని వృదాచేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులుచేస్తున్నారన్నారు. గత ప్రభుత ్వంలో వైసీపీ నాయకులు అహోబిలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి లాడ్జీలు, ఇళ్ల నిర్మించుకోవడం జరిగిందని, ఏవరైతే ప్రభుత్వ స్థలాలు కబ్జాచేశారో వారికి ఆర్డీవో ద్వారా నోటీసులు ఇప్పించి ఖాళీచేయించడం జరుగుతుందన్నారు. ఆ స్థలాలను ఇళ్లలేని పేద ప్రజలకు పంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర ్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంటాడుతున్న..
# రోడ్డు ప్రమాదాలు

**బోల్తా పడ్డ ప్రవేటు ట్రావెల్ బస్సు.. ఆరుగురికి గాయాలు**



**నంద్యాల, జనవరి 2, ప్రభాతవార్తప్రతినిధి** జాతీయరహదారులు ప్రవేటు ట్రాలెల్స్ బస్సులను వెంటాడుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదము చాలా ఘోరమైనది.. అయిన కూడా అందులో ప్రయానిస్తున్న వారికి స్వల్ప గాయాలు మాత్రమే కావడము విశైషము.. నెల్లూరు నుండి కర్నూలుకు బయలు దేరిన ఎఅర్01జే 5302 నెంబరు గల ప్రవేటు బస్సు గురువారము రాత్రి 11.30నిమిషాలకు బయలుదేరి అయితే నంద్యాల జిల్లా కేంద్రమైన చాబోలికి చేరుకోగనే బస్సు అనుకోకుండా బోల్లా పడింది. అందులో కేవలము 6మంది ప్రయానికులు మాత్రమే ఉన్నారు. ఈ ప్రమాదములో అరుగురికి స్వల్పగాయాలు కావడము జరిగింది. అయితే డ్రైవరు చాకచక్యముగా వ్యవహరించడము వల్లనే ఘోరప్రమాదము తప్పిందని చెప్పారు. దీనితో 6మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నారు. అయితే ఇటీవల జాతీయ రహదారులు మాత్రమే కేవములు ప్రవేటు ట్రావెల్స్‌లను మాత్రమే టార్గెట్ చేస్తున్నాయి. ప్రవేటు ట్రావెల్స్‌లను సంబందించి డ్రైవర్లకు విశ్రాంతి తక్కువ అయ్యే ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు అంటున్నారు. ఇప్పటికైన ప్రవేటు బస్సుల యజమానులు డ్రైవర్లకు విశ్రాంతి ఇచ్చి ప్రయాణికులు ప్రాణాలు రక్షించి వారి బస్సులను కూడా సురక్షితముగా ఉంచుకోవాలని కోరుతున్నారు.





# స్వచ్ఛతలో నగరానికి.. అగ్రస్థానమే లక్ష్యం

: స్వచ్ఛ నగర సాధనకు ప్రజల సహకారం అవసరం..
: నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



**కర్నూలు జనవరి 02 ప్రభాతవార్త ప్రతినిధి :** నగరాన్ని స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పారిశుద్ధ్య విభాగ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కమిషనర్ నివాస కార్యాలయంలో "స్వచ్ఛ సర్వేక్షన్" మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు. నగర స్వచ్ఛతను మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు, సిబ్బంది మరింత చురుగ్గా పనిచేయాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు, విధివిధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను చైతన్యపరిచే ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. వాల్ పెయింటింగ్స్, మైక్ అనౌన్స్మెంట్లు, వార్డుల మధ్య స్వచ్ఛత పోటీల ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై మరింత అవగాహన పెంచాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ నగర సాధన అనేది కేవలం నగరపాలక బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామిగా మారినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం, ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారితీస్తాయన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయంగా పనిచేస్తూ కర్నూలును ఆదర్శ స్వచ్ఛ నగరంగా నిలబెడదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్, డిఈఈ పవణ్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాసులు, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేను బతికే..
# ఉన్నాను సార్..!

**ప్యాపిలి జనవరి 2 ప్రభాతవార్త :** కో ఆప్షన్ సభ్యులు రసూల్ 2008 సంవత్సరం నుండి ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉందని మండల ఆప్షన్ సభ్యులు జలదుర్గం రసూల్ తెలిపారు. తాను మృతి చెందినట్లు అధికారులు నమోదు చేసి జాబ్ కార్డును తొలగించారని పేర్కొన్నారు. దీనిపై అధికారులను నిలదీస్తే కొత్తగా జాబ్ కార్డులు నమోదు చేస్తున్నామని వింత సమాధానాలు చెప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను బతికే ఉన్నాను సార్ అంటూ.. రసూల్ అధికారులకు విన్నవించారు.



## ఎంపీ చేతులమీదుగా యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కర్నూల్ హాస్పిటల్ జనవరి 2 ప్రభాతవార్త :** ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిజిహెచ్ కర్నూలు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర యూనియన్ నూతన క్యాలెండర్ ను ఈరోజు కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు ఘనంగా ఆవిష్కరించారు. బస్తిపాడు నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు. నూతన సంవత్సరంలో కూడా ఉద్యోగులు మరింత నిబద్ధతతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని



ఆకాంక్షించారు యూనియన్ కార్యకలాపాలు, ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, ప్రజారోగ్య సేవలలో ఉద్యోగుల పాత్ర తదితర అంశాలపై చర్చించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు బోయ రామాంజనేయులు మరియు కర్నూలు జిజిహెచ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బాలు నాయక్ . సెక్రెటరీ ఖాజాముద్దీన్. ట్రెజరర్ సురేష్. హరిచంద్ర నాయుడు. లక్ష్మ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల గిరి ప్రదక్షిణ..!



**శ్రీశైలం ప్రాజెక్ట్ జనవరి 2,ప్రభాతవార్త :** శ్రీశైలం క్షేత్రంలో సాయంకాలం పౌర్ణమి ఘడియలు ఉండడంతో దేవస్థానం శ్రీశైలం గిరి ప్రదక్షిణ కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల మహా మంగళ హారతుల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించ బడ్డాయి. తరువాత శ్రీ స్వామి అమ్మవార్ల పల్లకి ఊరేగింపుతో శ్రీశైలం గిరి ప్రదక్షణ ప్రారంభం కావడం జరిగింది. అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా శ్రీగిరి ప్రదక్షణను నిర్వహించడం జరిగింది. శ్రీగిరి ప్రదక్షణలో శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు అధికారులు అర్చక స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# రైతుల భూ హక్కులను కాపాడడమే కూటమి ప్రభుత్వధ్యేయం

– పల్లెపండుగ 2.0తో గ్రామాల సమగ్ర అభివృద్ధి – వెబ్‌ల్యాండ్ సరిపోల్చేవిధంగా పట్టాదారు పాసుపుస్తకాలు – ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల, జనవరి 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను సరిచేస్తు రైతుల భూ హక్కులను కాపాడడంతో పాటు వెబ్‌ల్యాండ్‌తో సరిపోల్చే విధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గోర్లగుట్ట, అంబాపురం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ మోహన్‌రెడ్డి బొమ్మలున్న పాసుబుక్కులను మార్చడంతో పాటు తప్పుతడకలు ఉన్న భూ వివరాలను వెబ్‌లాయండ్‌తో ఖచ్చితమైన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధి కోసం పల్లెపండుగ 2.0ను చేయపట్టడం జరిగిందని దీంతో గ్రామాల్లో మౌలిక వసతులు డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఏర్పాటు చేయడం వేగవంతం చేశామన్నారు. ఇందులో భాగంగా 2.0తో చేపట్టిన పల్లెపండుగ పనులకు గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని గోర్లగుట్టలో నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. గోర్లగుట్ట పాఠశాల రోడ్డు పక్కనే ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు విన్నవించినా విన్నపానికి ఎమ్మెల్యేస్పందిస్తు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అయా కార్యక్రమాల్లో ఆర్డీఓ నరసింహులు, తహశీల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, టీడీపీ మండల కన్వీనర్ యల్లా నాగయ్య, బిజెపి నాయకుడు నాగమోహన్‌రెడ్డి, అయాగ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# భక్తులకు అభయ రక్షం... శ్రీ అంబా భవాని.. కటాక్షం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ ఉత్సవాలలో భక్తులు అత్యధికంగా పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆలయ పెద్దలు కోరారు. ఈ రథోత్సవం ప్రారంభంతోనే కొత్త ఏడాదిలో అన్ని చోట్ల రథోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా అర్లబండ రథోత్సవం జరిగిన రెండవ రోజునే ఎమ్మిగనూరులోని నీలకంఠేశ్వర రథోత్సవం జరగడం విశేషం.. ఈ సందర్భంగా మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి, మాన్వి, రాయచూరు ఎంఎల్‌ఏలు పూజలలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డితో పాటు, ఎమ్మిగనూరు ఎంఎల్‌ఏ బివి.జయనాగేశ్వరరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తారని గ్రామటీడీపి పెద్దలు, ఆలయకమిటీ తెలిపారు..అలాగే గ్రామ నాయకుల ఆధ్వర్యంలో జాతరకు వస్తున్న భక్తులకు మంచినీటి సదుపాయం, విద్యుత్ సదుపాయాన్ని కల్పించారు.. ఇంతటి మహత్తు కలిగిన అంబా భవాని వెలసిన గ్రామం పేరు మీదనే అర్లబండ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘంను స్థాపించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా ఎస్‌ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కోసిగి సిఐ మంజునాథ్ తెలిపారు. కాగా ఈ ఉత్సవాలకు ఆర్‌టిసి ఆదోని డిపోనుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్‌టిసి అధికారులు తెలిపారు.

# రసభసగా మండల సర్వసభ్య సమావేశం

: పొదుపు గ్రూపులలో డబ్బులు వసూళ్లపై ధ్వజం : నేను బతికే ఉన్నాను రా బాబు



**ప్యాపిలి, జనవరి 2, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను చర్చించి పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నాయి. సమావేశాలకు రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం అధికారులకు పరిపాటిగా మారింది.సమావేశానికి హాజరైన సర్పంచులు,ఎంపిటిసిలు ప్రజా సమస్యలను ప్రస్తావించినప్పటికీ వాటి పరిష్కారానికి అధికారులు ఎటువంటి చొరవ చూపడం లేదు. అధికారుల అక్రమాలపై నిలదీస్తే పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్యాపిలి మండలం సమావేశ భవనం నందు శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో అన్ని సమస్యలు ఉన్నాయని ఒక్క పని కూడా అధికారులు సరిగ్గా చేయడం లేదని సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచులు ధ్వజమెత్తారు. పొదుపు గ్రూపుల్లో బుక్ కీపర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని చేస్తున్నారని బొంచెరువు పల్లె ఎంపీటీసీ శేఖర్ విమర్శించారు. బ్యాంకులలో పొదుపు రుణాలను ఇప్పించిన సమయంలో కూడ బుక్ కీపర్లు పొదుపు గ్రూపుల సభ్యుల నుండి డబ్బులను డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. వెలుగు సిసి విచారించి బుక్ కీపర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చామా వెళ్ళామా అన్న రీతిలో సమావేశాన్ని గంటల వ్యవధిలోనే ముగించి చేతులు దులుపుకొని అధికారులు వెళ్లిపోయారు. సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు. అలాగే ఉపాధి హామీ జాబు కార్డులోమృతి చెందినట్లు రావడంపై జలదుర్గంకు చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు రసూల్ అధికారులను నిలదీశారు. ఎంపీపీ గోకుల లక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై నాగార్జున, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు..

# భూ హక్కుల భద్రతకు కొత్త పుస్తకాలు కీలకం



**మహానంది,జనవరి 2, ప్రభాతవార్త:** భూ హక్కుల భద్రతకు పట్టాదారు పాసుపుస్తకాలు కీలకమని మహానంది డిప్యూటి తహశీల్దార్ కామేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం మేజర్‌గ్రామ పంచాయితీ గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురంలో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త పాసుపుస్తకాలు తీసుకునే రైతులు పాతవి వెనక్కు ఇచ్చి ఇవి తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గోపవరం సొసైటి ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జీ నరాల చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, నాగేశ్వర్‌రావు, బాష్యం రాముడు గౌడ్, విఆర్వో వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఇంగ్లీష్ స్పెల్‌బి పోటీలో సత్తాచాటిన సునీత, జగదీష్



**రుద్రవరం, జనవరి 2, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాస్థాయిలో శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీషు స్పెల్‌బి పోటీల్లో ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు సునీత రెండవ సంవత్సరం 6వ తరగతి, జగదీష్‌లు అద్భుతమైనప్రతిభ చూపి గణనీయమైన విజయాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంగ్లీష్ స్పెల్‌బి పోటీల్లో సత్తాచాటిన సునీత జోన్ లెవెల్‌కు ఎంపికై పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. అలాగే జగదీష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో రెండవ బహుమతి సాధించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రోత్సహించిన ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు జీవితంలో ఇంకా ఉన్నత విజయాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు.

# సమగ్ర భూ సర్వే పనులకు భూమిపూజ చేసిన ఆర్డీఓ విశ్వనాథ్



**రుద్రవరం, జనవరి 2, ప్రభాతవార్త:** నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ రుద్రవరం మండలంలోని నర్సాపురంలో సమగ్ర భూ సర్వే పనులకు లాంఛనంగా శుక్రవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండలంలో ఇప్పటి వరకు 8 గ్రామాలు రీ సర్వేకు ఎంపికయ్యాయని ఇప్పటికే సర్వే పూర్తి అయిన గ్రామాల్లో గ్రామ సభల ద్వారా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం నర్సాపురం, పేరూరు, ఎర్రగుడిదిన్నె గ్రామాలు సమగ్ర భూ సర్వేకు ఎంపికయినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు నర్సాపురం, ఎర్రగుడిదిన్నె పనులు సర్వే పనులు మొదులుపెట్టామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్ మాట్లాడుతూ రీసర్వే జరిగిన టి లింగందిన్నె పొలిమేరకు సంబంధించి రైతులకు శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణిచేసినట్లు తెలిపారు. డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖరయ్య, సర్వేరు నాగరాజు నాయక్, విఆర్వోలు సంజీవరెడ్డి, పుల్లయ్య, వెంకటనారాయణ, మునిస్వామి, నాగనరసింహాం, వెంకటేశ్వర్లు, ఓబయ్య, అంకాలయ్య,చంద్రమోహన్, ఉశేన్, పలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదును ప్రారంభించిన అధికారులు



**గడివేముల, జనవరి 02, ప్రభాతవార్త;** గడివేముల గ్రామంలో శుక్రవారం జాయింట్ అజమాషియా ఈ పంట నమోదు రబీ 2025-26ను అధికారులు ప్రారంభించారు. ఆర్ఐ వెంకటరమణ, ఏఓ జి.కె.పవన్‌కుమార్, ఏఈఓ సతీష్, గ్రామ వీఆర్వోలు వెంకటకృష్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్‌రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్, ఏఓ మాట్లాడుతూ జాయింట్ అజమాయిషీ ఈ పంట నమోదు ఉపయోగాలను తెలియజేశారు. ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. పంట నష్టపరిహారం, పంటల బీమా, సున్నా వడ్డీ, పంట కొనుగోలు అందుతాయన్నారు. రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. 2025 ఖరీఫ్‌లో కంది పంట వేసిన రైతుల నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక క్వింటానికి రూ.8 వేలు మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మే రైతులు మీ గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# నేడు పౌర్ణమి కూడిన ఆరుద్ర నక్షత్రం

– దుర్గా భోగేశ్వరుడిని దర్శిస్తే సకల పాపహరణం

– ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ



**గడివేముల, జనవరి 02, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గడిగరేవుల సమీపాన గల దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి ఆలయంలో శనివారంనాడు విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు శనివారం పౌర్ణమితో కూడిన ఆరుద్ర నక్షత్రం అని స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శివానుగ్రహం పొందితే ఈ సమయంలో చేసే పూజలు, అభిషేకాలు (పాలు, నెయ్యితో) గొప్ప ఫలితాలనిస్తాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ఏపిటిడబ్ల్యూఆర్ పాఠశాలలో శక్తి టీం పై అవగాహన



**నంద్యాల హాస్పటల్,జనవరి 2,ప్రభాతవార్త:** ఏఎస్పీ ఆదేశాల మేరకు పాణ్యం మండల పరిధిలోని నెరవాడ గ్రామంలోని ఏపిటిడబ్ల్యూఆర్ పాఠశాలలో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ,మహిళా పోలీసు మౌనిక విద్యార్థినీలకు శక్తి టీం యాప్ నెంబరు 7993485111 ను తెలిపి సైబర్ క్రైమ్ 1930 చైల్డ్ వెల్ఫేర్ 1098,ఉమెన్ వెల్ఫేర్ 181 ఎమర్జెన్సీ కాల్ 112 బాల్య వివాహాలు, చైన్ స్నాచింగ్ ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ మొదలగు వాటి వివరించి వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి ఆపదలో ఉన్న ఎ అమ్మాయి అయిన మహిళా శక్తి యాప్ నెంబుకు ఫోన్ చేసినచో తక్షణమే స్పంధిస్తామని తెలిపారు. అనంతరం శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకునే విధానాన్ని విద్యార్థులకు, టీచర్లకు తెలిపి ప్రతి మహిళ , బాలికలు యాప్ డౌన్‌లోడ్ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సలామీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్యాల పంప్‌హౌస్ ను పరిశీలించిన కమీషనర్



**నందికొట్కూరు,జనవరి 2,ప్రభాతవార్త:** పట్టణానికి త్రాగు నీరు సరఫరా చేయు మల్యాల దగ్గర ఉన్న పంప్‌హౌస్‌ను నందికొట్కూరు మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతు పట్టణంలోని అన్ని ఏరియాలలో నీటి సరఫరా సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఎలాంటి ఆటంకం లేకుండా నీటిసరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఓహెచ్‌ఆర్ ట్యాంక్స్ మరియు జిఎల్‌ఎస్‌ఆర్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, వాటర్ వర్క్స్ సిబ్బంది ప్రతిలైన్ కు తిరిగి వాటర్ వృదా కాకుండా చూడాలని ఏమైన సమస్యలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. మున్సిపల్ డీఈ నాసిర్, ఏఈ దినేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్కెమ్ ఇంటర్నేషనల్ లిడిటెడ్ కంపెనీ భారీ విరాళం



**మిడుతూరు,జనవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలమందలపాడు జిల్లా పరిషత్ పాఠశాలకు అల్కెమ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ ద్వివేది పాఠశాల విద్యార్థుల కోసం దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే వస్తువులను ఉచితంగా అందజేశారు. డబల్ ఇన్వర్టర్, బ్యాటరీ, ప్రింటర్ ను ఎంఈఓ..2,మల్లికార్జునాయక్, మరియు ప్రధానోపాధ్యాయులు రమేష్ లకు అందజేశారు. అలాగే మాసపేట, కడుమూరు గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నోట్ బుక్స్, పలకలు,పెన్నులు స్టేషనరీ అందజేశారు. ఆయన మాట్లాడుతు విద్యార్థుల ఉజ్వల భవిషత్తుకు సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ సంస్థ ముందుంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు దీనిని సధ్వినియోగం చేసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన తెలిపారు.కంపెనీ బృందం సునీల్‌కుమార్, కంపెనీ మేనేజన్ యువరాజ్, గ్రామ సర్పంచ్ శంషున్‌బీ, ఇన్‌చార్జ్ కె.అరుణ్‌కుమార్, వలి, టోబాకో ట్రేడర్స్ వలిబాష, అబ్దుల్ సలాం,షఫీ, రఫీ, హెచ్‌ఎం అథియాబేగం, మల్లయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# రూ.1.4 కోట్లతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ



**పత్తికొండ,జనవరి 2,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో రూ.1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన భవనాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో శాశ్వత హాస్టల్ భవనాలను ఏర్పాటు చేసిందని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని సాంఘీక సంక్షేమ హాస్టల్లో ఉన్న విద్యార్థులు బాగా చదువుకొని ఉన్న స్థాయికి చేరుకోవాలని, కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నదని దీనిని అందిపుచ్చుకోవాలన్నారు. జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి రాధిక మాట్లాడుతు కర్నూలు జిల్లాలో 37 హాస్టళ్ళు ఉన్నాయని అన్నింటికి సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మద్దిలేటి, ఎస్.డబ్ల్యూ ఓ బాబు, ఆదోని వెంకటరాముడు, హెచ్ డబ్ల్యూఓ నాగరాజు,రరమేష్, పావని, భవాని, టిడిపి నాయకులు సాంబశివారెడ్డి, బిజెపి గోవర్దన్ పాల్గొన్నారు.

# రీసర్వేకు రైతులు సహకరించాలి



**పాములపాడు, జనవరి 2,ప్రభాతవార్త:** రీ సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ సుభద్రమ్మ కోరారు. పాములపాడు మండలంలోని జూటూరు గ్రామంలో 4వ విడత రీ సర్వే ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలాలు సర్వే చేసినప్పుడు పాసు పుస్తకాలు, అధార్‌కార్డు తదితర అధారులు తీసుకువచ్చి అధికారులు అందజేసి రైతులు సహకరించాలని కోరారు. జిల్లా సర్వేరు ఉమాపతి, రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ సు ప్రియ, విఆర్వోలు, సరేవ్వర్లు పాల్గొన్నారు.

# కడమకుంట్ల లో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు



**తుగ్గలి, జనవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఆ పార్టీ నాయకులు భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యుడు నబిరసూల్, మండల కార్యదర్శి సయ్యద్‌సుల్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతు 1925 డిసెంబరు 26న కాన్పూరులో సిపిఐ ఆవిర్భవించి నేటికి 100 ఏళ్ళు పూర్తి చేసుకోవడం హర్షణీయమని, సిపిఐ బడుగు బలహీన వర్గాల సంక్షేమము కొరకు అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. అలాగే సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, నాగరాజు, హానుమంతు,బాలు, ఖాశీం పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య



**పాములపాడు, జనవరి 2,ప్రభాతవార్త:** పాములపాడు మండలం కృష్ణారావు పేటకు చెందిన బి మహేష్ (35) మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పాములపాడు ఎస్‌ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు కృష్ణారావు పేట గ్రామానికి చెందిన చిన్నన్న కుమారుడు మహేష్ గత రెండు నెలల నుండి కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నారు. ఈతను మనస్థాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఏవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈవిషయంపై పాలములపాడు ఎస్‌ఐ తిరపాలు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

# సిఐకి నూతన శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి యూనియన్ సభ్యులు



**కొలిమిగుండ్ల, జనవరి 2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రం పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి శుక్రవారం ఏఐటయుసి యూనియన్ మండల అధ్యక్షులు వడ్డే మహేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఏఐటీయుసి యూనియన్‌కు చెందిన ఆటో యూనియన్ సంఘం తాపీ మేస్త్రీ యూనియన్ సంఘ ప్రతినిధులు సిఐ రమేష్‌బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు వడ్డె వెంకటయ్య, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీరంగ, ట్రెజరీ రాజు, సాంబ, కిశోర్, రమేష్, సంజీవ వంశీ రామయ్య, అంజనేయులు, తాపీ మేస్త్రీ యూనియన్ జీవయ్య, కంబగిరి అభి, తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ కోలుకోలే వ్యక్తి మృతి

**పాములపాడు, జనవరి 2,ప్రభాతవార్త:** తాండ్రపాడు గ్రామానికి చెందిన జమీర్ బాషా (55) కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతిచెందారు. పాములపాడు ఎస్‌ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు డిసెంబరు 28న కంబాలపల్లె గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సపొందుతూ కోలుకోలేక మృతిచెందారని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

# కుర్ణిసాలి సంఘం క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కుర్ణిసాలి సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అవిష్కరించారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కుర్ణిసాలి సంఘం సభ్యులందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో కుర్ణిసాలి సంఘం ఐక్యంగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. సంఘం అభివృద్ధికి మరియు సభ్యుల సంక్షేమానికి తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. కుర్ణిసాలి సంఘం అధ్యక్షులు ఆడికే శివప్ప, ఉపాధ్యక్షులు చాయ రంగప్ప, కార్యదర్శి మాచాని బాల సుధాకర్, కోశాధికారి అడికే శంకర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐ జయప్పను కలిసిన మండల ఫోరం సంఘం అధ్యక్షులు

– గంటా అల్‌ఫ్రెడ్ త్యాగరాజు



**రుద్రవరం, జనవరి 2, ప్రభాతవార్త:** రుద్రవరం పోలీస్‌స్టేషన్‌కు నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ జయప్పను నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన మండల ఫోరం సంఘం అధ్యక్షులు గంటా అల్‌ఫ్రెడ్ త్యాగరాజు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో లా అండ్ అర్డర్‌పై నిష్పక్షపాతంగా వ్యవహారించాలని ఎస్‌ఐ జయప్పను కోరామన్నారు. దీనిపై ఎస్‌ఐ స్పందిస్తు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతు కృసిచేస్తానని ఆయన అన్నారన్నారు.

# నాడు చేయి లేనందుకే హాస్పిటల్‌లోనే పడేయమన్నారు..

**- నేడు రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్న శివాని.. - శివానికి ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానం.. పలువురు ఆర్థిక సాయం అందజేత**



**మద్దికెర, జనవరి 02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన హోసూరు ఉప్పర ఈరప్ప, లలిత దంపతుల కుమార్తె శివాని పుట్టుకతోనే కుడి చేయి మోచేతి వరకు లేకుండా జన్మించింది. అందరూ అన్ని అవయవాలు సక్రమంగా ఉంటేనే బాగుంటుందని, ఒక చేయి లేని అమ్మాయి మనకు అవసరమా అని తల్లిదండ్రులు, ఇరుగుపొరుగు వారు నిరుత్సాహపరిచేవారు. తండ్రి ఆకుకూరల వ్యాపారం చేస్తూ శివానిని చదివించాడు. కానీ శివానిని చూసి ఇరుగు పొరుగు వారు ఎన్ని ఇబ్బందికరమైన మాటలు అన్నా కూడా తన మనసులో దాచుకుని అమ్మాయిని నిరుత్సాహపరచకుండా ధైర్యాన్ని నూరిపోసి శివానిని కాస్త శివంగిగా తాయరు చేయడంలో తల్లి పాత్ర చాలా ముఖ్యమైనది. కానీ తల్లి లలిత అనారోగ్యంతో అకాల మరణం చెందారు. జాతీయ వీర బాల దినోత్సవానికి పిలిచి అత్యంత విలువైన ప్రధానమంత్రి బాల పురస్కార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకున్నారు. శుక్రవారం శివానిని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనితయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మానసభలో శివానిని పలువురు మెచ్చుకున్నారు. రూ.10 వేలు మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వర్‌రెడ్డి, రూ.4 వేలు మాజీ ఎంపీపీ మల్లికార్జునయాదవ్, రూ.4 వేలు రామకృష్ణారెడ్డి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుహాసిని, మాజీ ఇరిగేషన్ డైరెక్టర్ ఆర్‌విఎల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ కొండయ్య, చంద్ర, హరి, బండారు అంజి, గంధం చంద్ర, గద్దల అంజి పాల్గొన్నారు.

## డైనింగ్ హాలును నిర్మించిన గాదం శెట్టి కుటుంబ సభ్యులు



**బనగానపల్లె, జనవరి 2, ప్రభాతవార్త :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సొంత నిధులతో 7 లక్షల విలువచేసే డైనింగ్ హాలు ను గాదంశెట్టి కుటుంబీకులు గాదంశెట్టి వేణుగోపాల్ గాదంశెట్టి మోహన్ డాక్టర్ రవి కుమార్ అమెరికా డాక్టర్ గాదం శెట్టి రామకృష్ణయ్య నిర్మించారు. శుక్రవారం కుటుంబ సభ్యులు మరియు గాదశెట్టి రామకృష్ణయ్య ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ గాదం శెట్టి రామకృష్ణయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్తు బాలల ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకోవాలని ఉన్నత స్థాయిలను ఎదగాలని అలాగే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యాబుద్ధులు నేర్చుకోవాలని విద్యతోనే ఏదైనా సాధించుకోవచ్చని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన, ఎస్ఎంసి చైర్మన్ శ్రీ జి. రామమద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఎంఈఓలు స్వరూప, శ్రీనివాసులు బనగానపల్లె గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ బురానుద్దీన్ మరియు భానుముక్కల సింగిల్ విండో అధ్యక్షులు శ్రీ అత్తారు కలాం, గుండా శ్రీనివాసులు శ్రీరామ సుబ్రహ్మణ్యం గారుఆర్యవైశ్య సంఘం ,ఎస్ఎంసి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు గాదంశెట్టి కుటుంబీకులను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థికి కాంస్య పథకం



**బనగానపల్లె, జనవరి 2, ప్రభాతవార్త :** నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన రాయలసీమ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీలలో బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి మహమ్మద్ అజరుద్దున్ షార్ట్ పుట్ విభాగం నందు కాంస్య పతకం సాధించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ ఎస్ లలిత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ గౌస్ ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ కే బడే సాహెబ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ఆంజనేయులు మరియు అధ్యాపకులు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించారు.

## నేడు హనుమాపురంలో శ్రీ చౌడేశ్వరి దేవి రథోత్సవం



**పెద్దకడబూరు, జనవరి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలో హనుమపురం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి రథోత్సవ వేడుకలు నేడు శనివారం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జరుగునున్నాయి రథోత్సవ వేడుకల సందర్భంగా చౌడేశ్వరి దేవాలయానికి రంగులు వేసి అమ్మవారిని అలంకరించారు రణథోత్సవ వేడుకలను గ్రామస్తులు ఐక్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా సమిష్టిగా జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ ఈరన్నలు పిలుపు నిచ్చారు శనివారం ఉదయం నుండి గ్రామస్తులు అమ్మవారికి వివిధ రకాల పూజలు చేసి మొక్కులు తీర్చుకోనున్నారు సాయంత్రం రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగును ఉన్నాయని వేడుకలు విజయవంతంగా జరగేలా గ్రామస్తులంత సహకరించాలని సర్పంచ్ కోరారు వేడుకల సందర్భంగా ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తుంది

**- ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు స్వామినాథం**



**పగిడ్యాల, జనవరి 2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తుందనీ జిల్లా ఉపాధ్యక్షులు యం.స్వామినాథం, జిల్లా కార్యదర్శి పి.సూర్యబాబు అన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖాధి కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, యం.మురళీమోహన్‌రెడ్డి చేతులమీదుగా 2026 ఏపిటిఎఫ్ (1938) క్యాలండరు, డైరీని ఆవిష్కరింపజేశారు. ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యం.స్వామి నాథం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు విషయాలకు సంబంధించి అన్ని జీవోలు డైరీలో ఉన్నాయన్నారు. జిల్లా మహిళా విభాగం కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి, మండల అధ్యక్షులు జి.మల్లికార్జున మండల ప్రధానకార్యదర్శి టి.కిరణ్‌బాబు, మండల శాఖ సభ్యులు నాగేంద్రబాబు, మద్దిలేటి, ఎంఆర్‌సిలు, మండల విద్యాశాఖాధికార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదలయ్యాక మీకు కుట్టుమిషన్లు వస్తాయి



**వెల్దుర్తి, జనవరి 2, ప్రభాతవార్త :** ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదలయ్యాక మీకు కుట్టుమిషన్లు వస్తాయని ఉమ్మడి కర్నూలు జిల్లా బిసి కార్పొరేషన్ సిబ్బంది తిరుమల తెలిపారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బేసిక్ టైలరింగ్ శిక్షణ కార్యక్రమం రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వారు ఏప్రిల్1,2025 నుంచి జులై31,2025 వరకు సచివాలయం-1లో నిర్వహించిన విషయం తెలిసిందే.వెల్దుర్తి ఎంపిడిఓ,బిసి కార్పొరేషన్ ఈడి తమకు కుట్టుమిషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని శిక్షణ తీసుకున్న మహిళలు తెలిపారు. తాము కుట్టుమిషన్ శిక్షణ తీసుకున్న ఇంతవరకు మిషన్లు ఇవ్వలేదని శిక్షణ తీసుకున్న మహిళలు,శిక్షకురాలితో కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్‌కు 22.12.2025న ఫిర్యాదు చేశామన్నారు.ఈ ఫిర్యాదుపై శుక్రవారం వెల్దుర్తికి బిసి కార్పొరేషన్ నుంచి వచ్చిన సిబ ్బంది తిరుమల శిక్షకురాలు విష్ణువర్ధిని,కుట్టుమిషన్ శిక్షణ తీసుకున్న మహిళలతో సమావేశం అయ్యారు.మీకు ఏజెన్సీ ద్వార కుట్టుమిషన్లు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయలేదన్నారు.మీరు అపోహాలు పడవద్దన్నారు.మీరు మీ సమస్యలను మా కార్యాలయంకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఆమె సూచించారు.మాకు ఇప్పటికైనా కుట్టుమిషన్లు రాకపోతే ఆందోళనబాట పడతామని వారు అన్నారు.

## ఎస్టీయూ నూతన క్యాలెండర్, డైరీ విడుదల



**హొళగుంద, జనవరి 02, ప్రభాతవార్త;** హొళగుంద ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ-2 కబీర్‌సాబ్ చేతులమీదుగా శుక్రవారం విడుదల చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ నూతన క్యాలెండర్‌లను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ కొత్త సంవత్సరం కలిసి రావాలని ఆకాంక్షించారు.ఎస్టీయూ నాయకులు సుంకన్న, రమేష్, శ్రీనివాసులు, దొడ్డ బసప్ప, తిప్పేరుద్ర, కళ్యాణ్, బాషా పాల్గొన్నారు.

## దళితులందరూ ఐక్యంగా ఉద్యమించాలి

**- దళిత సంఘం సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి**



**హొళగుంద, జనవరి 02, ప్రభాతవార్త;** ఐక్యమత్యగా ఉంటే ఏదైనా సాధించవచ్చని దళితులంతా ఐక్యమత్యంగా ఉండి జాతి అభివృద్ధికి పాటు పడాలని దళిత సంఘం సీనియర్ నాయకుడు (పారిశ్రామికవేత్త), టీడీపీ తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి అన్నారు. మండలకేంద్రంలోని కాంప్లెక్స్ వద్ద శుక్రవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన దళిత నాయకులు, కార్యకర్తలు, సోదరులతో దళిత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ దళితులంతా ప్రస్తుతం వివిధ రాజకీయ పార్టీల కనుసన్నల్లో ఉండి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉన్నారన్నారు. అలాగే దళితులు ముందుగా తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలన్నారు. దళితులు అన్నిరంగాల్లో రాణించేలా ఐక్యంగా శ్రమించాలన్నారు. దళితుల సత్తా ఏమిటో చూపించాలన్నారు. దళితుల్లో చైతన్యం తీసుకొచ్చి ఐదు వేల మందితో బృహత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల నుంచి వచ్చిన యువకులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**హాలహర్వి, జనవరి 2, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని కుర్లేహళ్లి గ్రామంలో శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలను తహసీల్దార్ లక్ష్మీనారాయణ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో రైతులకు ప్రభుత్వం ఉచితంగా పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అర్ధగేరి, నిట్రవట్టి, కుర్లేహళ్లి గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయినట్లు తెలిపారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూ సమస్యలు ఏమైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని బాపురం, బేవినహాల్, విరుపాపురం గ్రామాల్లో రీ సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బ్రమ్మయ్య, మండల సర్వేయర్ మంజుభార్గవి, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు బ్రహ్మానందం, వీరేష్ పాల్గొన్నారు.

## సేవలకు సన్మానం



**మద్దికెర, జనవరి 2, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మద్దికెరలో వెలిసిన సంతానం శ్రీవల్లి దేవస్థాన సమితి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో గత నెలలో నిర్వహించిన సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు విజయవంతమైన సందర్భంగా శుక్రవారం ఆలయ సేవకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు విజయ్‌ప్రసాద్‌యాదవ్ తెలిపారు. సేవకులకు సన్మానం చేశారు. అనంతరం తీర్థ ప్రసాద అన్నదానం వితరణ చేశారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యస్వామి సేవకులు, భక్తాదులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి**



**మంత్రాలయం, జనవరి 2, ప్రభాతవార్త ;** ప్రతిఒక్కరూ ఉపాధి కోసం ఒకరిపై ఆధార పడకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామానికి చెందిన నల్లారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డిలకు చెందిన కూల్ డ్రింక్స్, క్యాంపు ఏజెన్సీ దుకాణాన్ని ప్రారంభించారు. ముందుగా ప్రదీప్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దుకాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి ఈ దుకాణం ద్వారా మీరు ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు విఖ్యాత్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం

**- రూ.10 వేలు అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకుడు**



**మంత్రాలయం, జనవరి 2, ప్రభాతవార్త ;** మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన జైభీం ఎమ్మార్పీఎస్ నాయకులు గర్జి హనుమన్న చర్చి నిర్మాణానికి శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. నందవరం మండలం హాలహర్వి గ్రామంలో నిర్మిస్తున్న నూతన చర్చి నిర్మాణానికి ఈ నగదును అందజేశారు. హాలహర్వి సంఘ పెద్దలు అయిన ఇమ్మానుయేలు, రాజు, ముక్కరన్న, యేసు, జయరాజు, భూషణంలకు ఈ డబ్బును అందజేశారు. అనంతరం హనుమన్నను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణికుమార్, యర్రన్న, ఆనంద్‌బాబు, ఈరన్న, దావీదు పాల్గొన్నారు.

## నేడు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**ఆదోనిలీగల్, జనవరి 02, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో శనివారం ఉదయం 11;30 గంటలకు మండల లీగల్ సర్వీస్ కమిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణం పరిరక్షణ, అక్షరాస్యత, భద్రత తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆదోని రెండో జిల్లా అదనపు జడ్జి పి.జె.సుధ, ప్రిన్సిపల్ జడ్జి అర్చన శుక్రవారం తెలిపారు.

## రైల్వే స్టాండులో అక్రమ వసూళ్లు..

**- స్పందించని రైల్వే యంత్రాంగం - ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**




**ఆదోనిలీగల్, జనవరి 02, ప్రభాతవార్త;** ఆదోని రైల్వే స్టేషన్‌లోని సైకిల్ స్టాండులో అక్రమంగా పార్కింగ్ ఫీజును వసూలు చేస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక్కరోజు లోపే స్టాండులో వాహనాన్ని పార్కింగ్ చేస్తే రెండు రోజులకు సరిపడే డబ్బులను వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై రైల్వేశాఖ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వాహనదారుల నుంచి అక్రమంగా వసూలు చేసే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు రైల్వే శాఖ అధికారులను కోరుతున్నారు.

## ఎస్టీయూ నతూన క్యాలెండర్, డైరీ విడుదల



**దేవనకొండ, జనవరి 02, ప్రభాతవార్త;** దేవనకొండ ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓలు తిమ్మారెడ్డి, విజయనిర్మల చేతులమీదుగా శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నజీర్‌అహ్మద్, కరివేముల పాఠశాల హెచ్‌ఎం శివప్రసాద్, తెర్నేకల్ పాఠశాల హెచ్‌ఎం జయరాములు, కప్పట్రాళ్ల హెచ్‌ఎం ప్రశాంతి, ఎస్టీయూ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన క్యాలెండర్‌లను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ కొత్త సంవత్సరం కలిసి రావాలని ఆకాంక్షించారు. ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీధర్, మండలాధ్యక్ష కార్యదర్శులు, ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున, వినోద్‌కుమార్, జయన్న, సీనియర్ నాయకులు రంగస్వామి, సుధాకర్‌బాబు, నరసింహులు, ఎర్రన్న, శంకరప్ప, దస్తగిరి, వినోద్‌కుమార్, షేక్‌బకర్షావలి పాల్గొన్నారు.

## గ్రౌండ్ ట్రూత్ భూముల రీ.. సర్వే ప్రారంభం



**జూపాడుబంగ్లా, జనవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో గ్రౌండ్ ట్రూత్ భూముల రీ..సర్వే పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ వి.చంద్రశేఖర్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీ సర్వే ప్రాజెక్టు 4వ దశలో భాగంగా గ్రౌండ్ ట్రూత్ భూముల సర్వేను రైతుల సమక్షంలో సర్వే నెం. 127 లో పూజలు చేసి ప్రారంభించారు, గ్రామం పొలమును 17 ఖండాలుగా విభజించి రెండు బృందాలు సర్వే జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. ప్రతి బృందం ఓజుకు 35 ఎకరాలు లక్ష్యంగా పెట్టుకొని సర్వే ఖచ్చితంగా చేయాలని, రైతులకు వారం రోజులు ముందుగానే నోటీసులు ఇవ్వాలన్నారు. తూడిచెర్ల గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులు సర్వేకు వచ్చే సమయంలో పాస్‌పోటో సైజ్ పోటో, 1బి.పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు, తీసుకొని రావాలని ఆయన తెలిపారు. గ్రామంలో మొత్తం 4742.02 ఎకరాలు,మొత్తం ఖాతాలు1470, మొత్తం సర్వే నెంబర్లు 550, అని 60 రోజుల పాటు భూముల సర్వే ఉంటుందని తహసిల్దార్ తెలిపారు. రీ సర్వే డిప్యూటి తహసిల్దార్ జి.నాగన్న, మండల సర్వేయర్ డి.అతీఫ్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రవీణ్‌కుమార్, సర్వేయర్ బాలుడు గ్రామం రెవెన్యూ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికి పట్టాదారు పాసుపుస్తకాలు



**గోనెగండ్ల, జనవరి 2, ప్రభాతవార్త :** అర్హులందరికి ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్,తహశీల్ధార్ రాజేశ్వరి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తుకాలను వారు పంపిణీ చేశారు.అలాగే మండలంలోని పలు గ్రామాలలో రైతులకు పట్టాదారుపాసు పుస్తకాలను అందజేశారు. వారు మాట్లాడుతూ భూసర్వేలు జరిగిన గ్రామాలలోని రైతులకు రాజముద్రతో ముద్రించిన పాసు పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఈ నెల 9వ తేది వరకు కొనసాగుతుందని అలాగే సర్వేజరగని గ్రామాలలో కూడా సర్వేలు చేసి పాసుపుస్తకాలను పంపీణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమం గ్రామ రెవెన్యూ సిబ్బంది,రైతులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు లో అనాధలకు దుప్పట్లు పంపిణీ



**ఆత్మకూరు, జనవరి 2, ప్రభాతవార్త :** ప్రజలకు స్వచ్ఛందంగా మానవత్వం చాటుకుని సేవలు అందించడంలో కొందరే మహిళలు ముందుకు వస్తారు అనాధలకు వృద్ధులకు సహాయం చేయాలని ఆలోచనతో సేవలో ఉంటూ విధి నిర్వహణలో ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ రోడ్లపై అనాధలుగా తిరుగుతున్న ఎవరు లేని ఒంటరి జీవితాలకు నేనున్నానంటూ ముందుకు వచ్చి 20 సంవత్సరాల నుండి ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ విధి నిర్వహణలో ఎక్కడే కూడా నిర్లక్ష్యం చేయకుండా విధులతోపాటు అనాధలకు, వృద్ధులకు అర్థాకలతో అలమటించే ఎన్నో కుటుంబాలకు ఆమె ఆదర్శంగా నిలిచింది. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న అరుణ భూపాల్ తమ విధులు ముగించుకుని వెళ్లే క్రమంలో రోడ్ల పైన నిలచిన అనాధలకు శుక్రవారం పట్టణంలోని సంఘమేశ్వరం సర్కిల్లో తమిళనాడుకు చెందిన వృద్ధ మహిళలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ అరుణ భూపాల్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఎక్కడ ఉద్యోగం చేసిన ఆమె నవంబర్ నెల నుండి జనవరి నెల చివరి వరకు అనాధలకు దుప్పట్లు చీరలు పంపిణీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. నేటి సమాజంలో మనకున్న దాంట్లోనే అనాధలకు పంచిపెడితే మనసుకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని వివరించారు సమాజంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడితే ప్రజల నుండి సమాజంలో ప్రత్యేక గౌరవం దక్కుతుందని తెలియజేశారు. నూతన వస్త్రాలు దుప్పట్లు చీరలు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి నేటి అధికారులకు డిప్యూటీ తాసిల్దార్ అరుణ భూపాల్ అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీరి వెంట కొత్తపల్లి ఆర్ఐ సుందరరాజు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామంలో రాజముద్రతో పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ



**ఆత్మకూరు, జనవరి 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను సద్వినియం చేసే విధంగా ఎంతో ప్రతిష్టాత్మ కంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను 432 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్ మండల అధ్యక్షులు రవీంద్రబాబు ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ టిడిపి పార్టీ సీనియర్ మండల నాయకులు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారు పాసుబుక్కులు గ్రామసభ గ్రామసభ నిర్వహించి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు తాసిల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గన్య ఆదేశాలతో రెవిన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు నూతన సంవత్సరములో అందించడం మంచి శుభ పరిణామం అని కొనియాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణ పరిష్కార మార్గం చూపిస్తూ కీలకమైన ఆదేశాలతో రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ శాఖ పనిచేస్తుందని అన్నారు. రైతుల భూ సమస్యలు ఆన్లైన్ సమస్యలు పలు సర్టిఫికెట్లు వాటిపై తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తూ కార్యాలయానికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా రెవెన్యూ శాఖ ప్రజలకు సేవలు అందిస్తుందని గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి శివారెడ్డి వీఆర్వోలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రీ సర్వే జరిగిన గ్రామాలకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు

**- గ్రామాల రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీకి చర్యలు**



**దేవనకొండ, జనవరి 02, ప్రభాతవార్త;** మండలంలో రీ సర్వే జరిగిన ఎస్.తిమ్మాపురం, పొట్లపాడు తదితర గ్రామాల రైతులకు 1052 నూతన పాసు పుస్తకాలు వచ్చినట్లు తహసీల్దార్ సుదర్శనం తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రీ సర్వేతో రైతులకు భూ సరిహద్దులు, పక్కా సమాచారాన్ని తెలియ జేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే చేపట్టినట్లు తెలిపారు. పొట్లపాడుకు 30 నూతన పాసు పుస్తకాలు, కరివేములకు 85, తెర్నేకల్‌కు 12, జిల్లెడబుడకలకు 195, కప్పట్రాళ్లకు 246, పాలకుర్తికి 346, మాచాపురంకు 81, దేవనకొండకు 4, గుండ్లకొండకు 70, పి.కోటకొండకు 94, వెలమకూరుకు 3, నల్లచెలిమలకు 28, చెల్లెలచెలిమలకు 10, కుంకనూరుకు 07 చొప్పున నూతన పుస్తకాలు మంజూరైయ్యాన్నారు. వీటిని రైతులకు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## రాజ్యాధికారానికి ప్రతీక రాజముద్ర : ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..



**పల్లెపాడు (కోసిగి), జనవరి 2, ప్రభాతవార్త :** రైతులకు చెందిన పాస్‌బుక్‌లను రైతుల పేరుతో ఇవ్వడమే కాకుండా ఏలాంటి నాయకుల ఫోటోలు లేకుండా ఇచ్చిన పాస్‌బుక్‌లురాజ్యాధికారానికి ప్రతీకగా రాజముద్రను వేసి అందించడం జరిగిందని, దీంతో రైతులకు గౌరవం పెరిగిందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబానాయుడు ఏర్పాటు చేసి రాజముద్రతో కూడిన పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని పల్లెపాడులో ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి లాంఛనంగా ప్రారంభించి రైతులకు ఈ పొలాలకు సంబందించిన పాస్‌బుక్‌లను రైతులకు అందించారు..టీడీపి మండల ఇంచార్జీ పల్లెపాడు రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ రాజేంద్రనాయుడుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో వేణుగోపాల్, మార్కెట్‌యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, ముత్తారెడ్డి, జ్ఞానేష్‌లు హాజరయ్యారు..అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ బొమ్మతో ఉన్న పాస్‌బుక్‌లను రైతులకు అంటగడుతూ రైతులను అగౌరవ పరిచే విధంగా జీవోను తెచ్చాడన్నారు.. అయితే ఆ జీవోను రద్దు చేస్తూ చంద్రబాబునాయుడు రైతులకు గౌరవానికి భంగం కలుగకుండా రైతు పేరు మీదనే పాస్‌పుస్తకాలను అందించేలా ఇందులో కేవలం రాజముద్రను మాత్రమే వేసి రైతులకు అందించడం జరిగిందన్నారు..ఇదే చంద్రబాబు పాలన స్టైల్‌గా మారిందని ఈ మార్పుపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు..ఇది కేవలం పాస్‌బుక్ కాదని, కూటమి ప్రభుత్వం రైతులకు తిరిగి ఇచ్చిన గౌరవమని, ముఖ్యంగా రైతు గౌరవ వ్యవస్థ మారిందని చెబుతున్న సంకేతం అని అన్నారు.. అనంతరం పల్లెపాడు గ్రామానికి చెందిన రైతులకు సంబందించిన పాస్‌బుక్‌లను అందించారు.. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు లక్ష్మన్న, మంత్రాలయం మండల టీడీపీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నాయకులు మాజీ జెడ్‌పిటీసీ తోవి రామకృష్ణ, వక్రాణి వెంకటేశ్వర్లు, అరవిల్లి వీరేష్, క్లస్టర్ ఇంచార్జి రంగారెడ్డి, పోతుల వీరారెడ్డి, హొళగుంద కోసిగయ్య, గ్రామ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు..



